# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
2-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 350

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం: ట్రంప్

- అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
- ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
- ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
- భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు

## ఇరాన్ సుప్రీం లీడర్


# ఖమేనీ మరణం

### సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత మృతి

- కుటుంబ సభ్యులతో పాటు ఉన్నతాధికారులు కూడా బలి
- అధికారిక మీడియా ధ్రువీకరణతో దేశవ్యాప్తంగా సంతాపం
- ట్రంప్ ప్రకటనలతో అంతర్జాతీయ ఉద్రిక్తతలు
- అణు కార్యక్రమం నిలిపేవరకు దాడులు కొనసాగుతాయని హెచ్చరిక
- మద్దతుదారుల్లో దుఃఖం.. వ్యతిరేకుల్లో సంబరాలు



## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ



- పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు
- గార్డియన్ కౌన్సిల్ సభ్యుడిగా అరాఫీకి ఉన్నత అనుభవం

**ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతికి సంబంధించిన వార్త ప్రపంచ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇజ్రాయెల్-అమెరికా సంయుక్త వైమానిక దాడుల్లో టెహ్రాన్‌లోని తన నివాసంలో ఖమేనీతో పాటు ఇరాన్ ఆర్మీ చీఫ్, రక్షణ మంత్రి మరియు ఆయన కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ పరిణామాన్ని అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక మలుపుగా అభివర్ణించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేసే వరకు దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. ఖమేనీ మరణంతో ఇరాన్ ప్రభుత్వం 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించగా, దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు ఖమేనీ మద్దతుదారులు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతినబూనుతుండగా, మరోవైపు ఆయన వ్యతిరేకులు ఈ ఘటనను నియంతృత్వానికి ముగింపుగా భావిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.**



వాషింగ్టన్/దుబాయ్: దశాబ్దాల పాటు ఇరాన్ రాజకీయాలను ప్రభావితం చేసిన సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతిపై సంచలన సమాచారం వెలువడింది. ఇజ్రాయెల్‌అమెరికా సంయుక్త వైమానిక దాడుల్లో ఆయన మరణించినట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించినట్లు వార్తలు చెబుతున్నాయి. టెహ్రాన్‌లోని ఆయన నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు జరిగిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆర్మీ చీఫ్ అబ్దుల్ రహీం ముసావీ, రక్షణ మంత్రి అమీర్ నజీర్‌జాదే సహా పలువురు కీలక నాయకులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ ఖమేనీ మృతి అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక మలుపుగా మారిందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రజలకు దేశాన్ని తిరిగి పునర్వ్యవస్థీకరించుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌పై జరుగుతున్న లక్ష్యిత దాడులు మరికొన్ని రోజులు కొనసాగవచ్చని, ముఖ్యంగా అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసే వరకు చర్యలు ఆగవని స్పష్టంచేశారు. తమ నిఘా వ్యవస్థల నుంచి ఖమేనీ తప్పించుకోలేకపోయాడని కూడా ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఇజ్రాయెల్ వర్గాలు కూడా దాడుల్లో ఇరాన్ ఉన్నత భద్రతా వ్యవస్థకు చెందిన పలువురు కీలక వ్యక్తులు మృతిచెందినట్లు ప్రకటించాయి. సుప్రీం డిఫెన్స్ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలోనే ఈ దాడులు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల తీవ్రతను ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయని, నివాస సముదాయం భారీగా ధ్వంసమైందని తెలుస్తోంది. ఈ దాడిలో ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా మరణించినట్లు సమాచారం. కుమార్తె, అల్లుడు, మనవరాలు సహా పలువురు కుటుంబ సభ్యులు

(మిగతా 2వ పేజీలో)



## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల

(మిగతా 2వ పేజీలో)

# డీసీసీ శిక్షణ శిబిరానికి ముగింపు

### ::: సంస్థాగత బలోపేతంపై రాహుల్ దిశానిర్దేశం

- రాష్ట్రానికి రానున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత
- అనంతగిరిలో తెలంగాణఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం సమాప్తి
- పార్టీ నిర్మాణం, బాధ్యతలపై ప్రత్యేక క్లాస్
- కుటుంబ సభ్యులతో మాటామంతి, ఫొటో సెషన్ కూడా
- సీఎం రేవంత్, పీసీసీ నేతలు పాల్గొననున్న కార్యక్రమం
- 77 మంది డీసీసీ అధ్యక్షులకు మార్గనిర్దేశం
- ఉదయం రాక, సాయంత్రం తిరుగు పయనం



హైదరాబాద్/వికారాబాద్: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత రిసార్ట్స్‌లో గత పది రోజులుగా కొనసాగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ శిబిరం ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, జిల్లా స్థాయి నాయకత్వానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం

(మిగతా 2వ పేజీలో)



## ఇరాన్-గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో తెలుగువారికి హెచ్చరిక

- భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని సీఎం సూచన
- ఎంబసీలు, కాన్సులేట్‌లతో నిరంతర సంప్రదింపులు అవసరం
- తెలంగాణ ప్రజల పరిస్థితిపై ప్రభుత్వం నిశిత నిగ్రహం
- అత్యవసర పరిస్థితుల్లో రప్పించేందుకు సిద్ధత
- గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం పూర్తి అండ



### ఇరాన్ యుద్ధంలో 'హైదరాబాదీ'ల విలవిల..

# టెన్షన్‌లో 900 మంది విద్యార్థులు

- ఫోన్లు పనిచేయక పేరెంట్స్ కన్నీరు
- సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని ప్రభుత్వానికి వేడుకోలు
- మరో 2 వేల మంది తెలంగాణ పౌరులు

హైదరాబాద్: పశ్చిమ ఆసియాలో రేగుతున్న యుద్ధ జ్వాలలు హైదరాబాద్‌లోని వందలాది కుటుంబాల్లో భయాందోళనలు రేకెత్తించాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడుల నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు ఇప్పుడు ప్రాణభయంతో వణికిపోతున్నారు. ప్రధానంగా టెహ్రాన్, కుమ్ వంటి నగరాల్లో ఎంబీబీఎస్, ఇతర ఉన్నత చదువుల కోసం వెళ్ళిన విద్యార్థులు యుద్ధం మధ్యలో చిక్కుకుపోయారు.

**తల్లిదండ్రుల ఆందోళన..**

హైదరాబాద్‌లోని పాతబస్తీ, టోలీచౌకి, నాంపల్లి వంటి ప్రాంతాల నుంచి వెళ్ళిన విద్యార్థుల ఆచూకీ తెలియక వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యుద్ధం కారణంగా ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేయడంతో పాటు మొబైల్ నెట్‌వర్క్‌పై కూడా ఆంక్షలు విధించింది. దీంతో గత 24 గంటలుగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అందుబాటులోకి రాలేకపోతున్నారు. "మా పిల్లల ఫోన్లు కలవడం లేదు.. వాళ్ళు ఎక్కడ ఉన్నారో, ఎలా ఉన్నారో తెలియక ఆందోళన చెందుతున్నాం"

(మిగతా 2వ పేజీలో)




## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై
# ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

# డీసీసీ శిక్షణ శిబిరానికి ముగింపు

చర్యలు చేపట్టింది. శిక్షణ పొందిన డీసీసీ అధ్యక్షులకు పార్టీ సిద్ధాంతాలు, బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేయనున్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం, కేడర్ సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలపై ఆయన విస్తృతంగా మాట్లాడనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యులతో కూడా సమావేశమై సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నారు. శిబిరంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుల కుటుంబ సభ్యులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వారితో అనౌపచారికంగా మాట్లాడటంతో పాటు ఫొటో సెషన్‌లో కూడా రాహుల్ పాల్గొననున్నారు. నాయకత్వం, కుటుంబాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు హాజరవుతారు. అలాగే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సంగతన్ సృజన్ అభియాన్ జాతీయ ఇన్‌చార్జి చల్లా వంశీచందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు సంపత్‌కుమార్, విశ్వనాథన్, సచిన్ సావంత్ తదితర కీలక నేతలు కూడా పాల్గొంటారు. టీపీసీసీ శిక్షణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించబడింది. తెలంగాణ నుంచి 36 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 41 మంది కలిపి మొత్తం 77 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. పది రోజులపాటు సాగిన ఈ కార్యక్రమంలో పార్టీ నిర్మాణాత్మక వ్యూహాలు, ఎన్నికల నిర్వహణ, ప్రజా ఉద్యమాల రూపకల్పన వంటి అంశాలపై విస్తృత శిక్షణ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లాల స్థాయిలో పార్టీని మరింత చురుకుగా నడిపించే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. పీసీసీ వర్గాలు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం రాహుల్ గాంధీ ఉదయం 7:10 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 9:20 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ సహా మంత్రులు, పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 9:40 గంటలకు హెలికాప్టర్‌లో వికారాబాద్‌కు బయలుదేరి, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో హరిత రిసార్ట్స్‌కు చేరుకుంటారు. సాయంత్రం 4:30 గంటల వరకు శిక్షణా శిబిరంలో పాల్గొని వివిధ సమావేశాల్లో హాజరైన తరువాత తిరిగి హెలికాప్టర్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని సాయంత్రం 5:30 గంటలకు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం.

## ఇరాన్ యుద్ధంలో 'హైదరాబాదీ'ల విలవిల..
# టెన్షన్‌లో 900 మంది విద్యార్థులు

అంటూ పలువురు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. విద్యార్థులే కాకుండా, ఇంజనీర్లు, వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం వెళ్ళిన వారు కలిపి మొత్తం తెలంగాణ నుంచి సుమారు 2 వేల మంది ఇరాన్‌లో ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారే. సాధారణంగా హైదరాబాద్ నుంచి ఇరాన్ దేశానికి రాకపోకలు ఎక్కువగా ఉంటాయి, కానీ ప్రస్తుత యుద్ధ వాతావరణం ఈ సంబంధాలను అతలాకుతలం చేసింది.

**భారత ప్రభుత్వం హెల్ప్‌లైన్**

భారత రాయబార కార్యాలయం ఇప్పటికే ఒక అడ్వైజరీ జారీ చేస్తూ.. భారతీయులందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అనవసరంగా బయటకు రావద్దని సూచిం చింది. తెలంగాణ ప్రభుత్వం కూడా విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటూ, చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

## యూఏఈపై 137
# బాలిస్టిక్ క్షిపణులు, 209 డ్రోన్లతో ఇరాన్ దాడి

మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మరణించినట్టు ఇరాన్ ప్రభుత్వ మీడియా ఆదివారం ధ్రువీకరించింది. ఇదే సమయంలో, ఇరాన్ ప్రయోగించిన వందలాది క్షిపణులు, డ్రోన్లతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)పై భీకర దాడి జరిగింది. ఈ పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. యూఏఈపై ఇరాన్ మొత్తం 137 బాలిస్టిక్ క్షిపణులు, 209 డ్రోన్లతో దాడి చేసిందని, వాటిలో చాలా వరకు విజయవంతంగా అడ్డుకున్నామని యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 132 క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేయగా, 195 డ్రోన్లను కూల్చివేసినట్టు తెలిపింది. మిగిలినవి సముద్రంలో, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పడ్డాయని పేర్కొంది. ఈ దాడుల శిథిలాలు అబుదాబి, దుబాయ్‌లలో పడటంతో నష్టం వాటిల్లింది. అబుదాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా వచ్చిన డ్రోన్‌ను అడ్డుకునే క్రమంలో దాని శకలాలు కిందపడి ఆసియా దేశానికి చెందిన ఒకరు మరణించగా, మరో ఏడుగురు గాయపడ్డారు. దుబాయ్‌లోని పామ్ జుమేరా ప్రాంతంలో ఓ భవనంపై క్షిపణి శిథిలాలు పడటంతో నలుగురు గాయపడ్డారు. ఈ దాడుల వల్ల విమాన రాకపోకలకు అంతరాయం కలిగి, సుమారు 20,200 మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అధికారులు తెలిపారు. మరోవైపు, ఖమేనీ మరణంతో ఇరాన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనతో పాటు మరో నలుగురు కుటుంబసభ్యులు కూడా ఈ దాడుల్లో మరణించినట్టు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ రిపోర్ట్ చేసింది. ప్రభుత్వం 40 రోజుల సంతాప దినాలను ప్రకటించింది.

# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం: ట్రంప్

**అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి**

**ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్**

**ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర**

**భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు**



"ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. మార్చి 1 నాటికి పరిస్థితి చేజారిపోయి, పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇరాన్ గుండెల్లో గుబులు రేపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారింది. టెహ్రాన్ నడిబొడ్డున అమెరికా, ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. దాదాపు 1,200కు పైగా బాంబులు, ఆయుధ సామగ్రితో ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ విధ్వంసంలో ఇరాన్ అగ్రనాయకత్వం కుప్పకూలింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ దాడి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఇరాన్ ఒకవేళ ప్రతీకారానికి దిగితే, ఇంతకంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఇది తమ ఉనికి కోసం జరుగుతున్న యుద్ధమని, దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, తమ నాయకుడి మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌లోని బీట్ షెమెష్‌పై బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో 8 మంది మరణించారు. అటు గల్ఫ్ జలాల్లోని ఇంధన ట్యాంకర్లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఓ ట్యాంకర్ పూర్తిగా మునిగిపోగా, మరొకటి ధ్వంసమైంది. ఈ ఘటనలో భారతీయులు కూడా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు, ఇరాన్ తన క్షిపణులతో అమెరికా యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడి చేశామని ప్రకటించుకుంది. అయితే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ వార్తలను ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని కొట్టిపారేసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌లో తాత్కాలిక పాలక మండలి ఏర్పాటైంది. అయతోల్లా అలిరెజా అరాఫీని తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమించారు. ఈ యుద్ధ ప్రభావం సామాన్యులపైనా తీవ్రంగా పడుతోంది. పాకిస్థాన్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద జరిగిన నిరసనల్లో 9 మంది మరణించారు. యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో విమానయాన రంగం కుదేలయ్యింది. భారత్ నుంచి వెళ్లాల్సిన 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 100కు పైగా సర్వీసులు రద్దయ్యాయి. రష్యా, చైనా ఈ దాడులను ఖండించగా... పరిస్థితి ఇంకా ఏ మలుపు తిరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.



# ఇరాన్ యుద్ధంతో ఇండియాకు కష్టాలు

పశ్చిమ ఆసియాలో రాజుకున్న యుద్ధ జ్వాలలు ఇప్పుడు భారత ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత నెలకొన్న ఉద్రిక్తతలు ప్రధానంగా రెండు రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి: ఒకటి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగేలా చేస్తున్న ముడి చమురు, రెండోది భారత రైతుల ఆదాయానికి మూలమైన బాస్మతి బియ్యం ఎగుమతులు.

**బాస్మతి బియ్యం ఎగుమతులు..**

భారతదేశం నుంచి ఎగుమతయ్యే బాస్మతి బియ్యానికి ఇరాన్ అతిపెద్ద కొనుగోలుదారు. యుద్ధం ప్రారంభం కావడానికి రెండు నెలల ముందే ఇరాన్ వ్యాపారులు భారీగా ఆర్డర్లు ఇచ్చారు. దీంతో భారత మార్కెట్లో బాస్మతి బియ్యం ధర కిలోకు రూ.10 పెరిగింది. అయితే, ఇప్పుడు యుద్ధం కారణంగా ఈ ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. భారత్ ఎగుమతి చేసే మొత్తం బాస్మతి రైస్ లో 25% ఇరాన్‌కు, 20% ఇరాక్‌కు వెళ్తాయి. సుమారు $2 బిలియన్ల (రూ. 16,000 కోట్లకు పైగా) విలువైన 20 లక్షల టన్నుల బియ్యం వ్యాపారం ఇప్పుడు ప్రమాదంలో పడింది. ప్రస్తుతం సముద్ర మార్గంలో ఉన్న షిప్‌మెంట్ల డెలివరీ తీసుకోవడానికి ఇరాన్ వ్యాపారులు వస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**చమురు దిగుమతులకు ముప్పు..**

భారతదేశం తన ముడి చమురు అవసరాల కోసం 40 దేశాలపై ఆధారపడుతున్నప్పటికీ 50% దిగుమతులు పశ్చిమ ఆసియా నుంచే వస్తున్నాయి. ముఖ్యంగా ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ నుంచి వచ్చే చమురు 'హోర్ముజ్ జలసంధి' గుండానే రావాలి. ప్రపంచ చమురు సరఫరాలోనూ 25% ఈ మార్గం నుంచే జరుగుతుంది. యుద్ధం కారణంగా ఈ జలసంధి మూతపడితే భారత్‌కు రోజుకు వచ్చే 25-27 లక్షల బ్యారెళ్ల చమురు సరఫరా నిలిచిపోతుంది. గల్ఫ్ నుంచి అయితే కేవలం 5-7 రోజుల్లో చమురు వస్తుంది. అదే అమెరికా, లాటిన్ అమెరికా నుంచి చమురు తెప్పించుకోవాలంటే 25 నుంచి 45 రోజులు పడుతుంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి దేశంలో ఇంధన ధరలు భగ్గుమనే అవకాశం ఉంది.

## ఇరాన్-గల్ఫ్ ఉద్రిక్తతల
# నేపథ్యంలో తెలుగువారికి హెచ్చరిక

**భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని సీఎం సూచన**

**ఎంబసీలు, కాన్సులేట్‌లతో నిరంతర సంప్రదింపులు అవసరం**

**తెలంగాణ ప్రజల పరిస్థితిపై ప్రభుత్వం నిశిత నిగ్రహం**

**అత్యవసర పరిస్థితుల్లో రప్పించేందుకు సిద్ధత**

**గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం పూర్తి అండ**



హైదరాబాద్, మార్చి 1: అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంత దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. యుద్ధ పరిస్థితులపై వస్తున్న సమాచారం దృష్ట్యా అక్కడి భద్రతా పరిస్థితులను నిర్లక్ష్యం చేయకుండా, స్థానిక అధికారుల మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ పరిణామాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, విదేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించి వాటిని అనుసరించాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు. అవసరమైతే వెంటనే అధికారిక సంస్థలతో సంప్రదింపులు జరపాలని కూడా సూచించారు. ఇరాన్ సహా ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రజల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అక్కడి తెలుగు ప్రజలను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ముఖ్యమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, విదేశాల్లో ఉన్న వారు స్థానిక పరిస్థితులపై అప్రమత్తంగా ఉండటంతో పాటు భారత ఎంబసీలు, కాన్సులేట్‌లతో సంప్రదింపులు కొనసాగించాలని అధికారులకు కూడా సీఎం దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న కార్మికుల కుటుంబాలు ఆందోళన చెందవద్దని నాయకులు భరోసా ఇచ్చారు. అవసరమైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకుని తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తాయని తెలిపారు. గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం

**ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ**

**అమెరికా ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మృతి**

**ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అలిరెజా అరాఫీ నియామకం**

**పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు**

**గార్డియన్ కౌన్సిల్ సభ్యుడిగా అరాఫీకి ఉన్నత అనుభవం**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, 1989 నుంచి ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు. ఖమేనీ మరణం తర్వాత దేశ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, జ్యుడీషియరీ చీఫ్ గులాంహొస్సేన్ మొహసెని ఎజెయి, గార్డియన్ కౌన్సిల్ జ్యూరిస్ట్ ఉంటారని 'ఐఆర్ఎన్ఏ' (ఐఆర్ఎన్ఏ) వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, 88 మంది సభ్యులున్న అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ తదుపరి పూర్తిస్థాయి సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ఈ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహిస్తుంది. రష్యన్ మీడియా సంస్థ 'ఆర్టీ' (ఆర్టీ) కథనం ప్రకారం.. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్-ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కూడా అరాఫీ పనిచేశారు.



ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక వర్గాలు తెలిపినట్లు వార్తలు వెల్లడిస్తున్నాయి. దేశ అత్యున్నత నాయకుడు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఇరాన్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శత్రుదేశాలపై ప్రతీకారం తప్పదని కేబినెట్ సభ్యులు హెచ్చరించారు. ఖమేనీ మరణంతో దేశవ్యాప్తంగా 40 రోజులపాటు సంతాప దినాలు పాటించాలని ఇరాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆయన స్మారకార్థం వారం రోజులపాటు అధికారిక సెలవులు ప్రకటించగా, అనేక ప్రాంతాల్లో నల్ల జెండాలు ఎగురవేసి ప్రజలు దుఃఖాన్ని వ్యక్తం చేశారు. షియా ముస్లింలకు పవిత్ర క్షేత్రంగా భావించే మషాద్‌లోని ఇమామ్ రెజా మసీదు వద్ద కూడా సంతాప సూచక కార్యక్రమాలు నిర్వహించారు. ఒకవైపు ఆయన మద్దతుదారులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. ఖమేనీ చిత్రాలతో ర్యాలీలు నిర్వహిస్తూ అమెరికా, ఇజ్రాయెల్‌లపై ఆగ్రహ నినాదాలు చేశారు. శత్రువులపై ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతిజ్ఞలు చేశారు. దేశ స్వాభిమానంపై దాడి జరిగిందని వారు ఆరోపించారు. మరోవైపు ఖమేనీ పాలనను వ్యతిరేకించిన వర్గాలు మాత్రం భిన్నంగా స్పందించాయి. ఆయన మరణాన్ని నియంతృత్వానికి ముగింపు అని పేర్కొంటూ కొందరు వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకున్నట్లు సమాచారం. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటానికి ఇది కొత్త దశ అని వారు వ్యాఖ్యానించారు. ఇలా ఒకే ఘటనపై ఇరాన్‌లో విభిన్న భావోద్వేగాలు వ్యక్తమవుతూ, దేశ రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొన్న పరిస్థితి కనిపిస్తోంది.

## వసంతనగర్ డివిజన్,ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

### మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ముందుంటుంది

### సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయం

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 01 (క్రైమ్ మిర్రర్) :** మనిషి కనీస అవసరాలు అయిన తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్‌లోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో ఆదివారం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వసంతనగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాకినేని యాకనారాయణ (వినోద్) తన సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడంతో పాటు, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన సభలో కాలనీ వాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న బండి రమేష్ ని, మాకినేని యాకనారాయణ (వినోద్)ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ధర్మారెడ్డి కాలనీలో నీటి సమస్యపై స్పందన కాలనీ పార్క్‌లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో వాకింగ్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను శ్రద్ధగా విన్న రమేష్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యలపై కీలక ప్రకటనలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మూసాపేట వై జంక్షన్ వద్ద రూ.180 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జేఎన్టీయూ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రమేష్ తెలిపారు. కూకట్ పల్లి లో ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతోందని చెప్పారు. యువతకు సమీపంలోనే నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

**ప్రజలతో నేరుగా మమేకం**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే లక్ష్యంగా కాలనీల్లో పర్యటనలు కొనసాగిస్తున్నామని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వినోద్, రంగమోహన్ రావు, భాను ప్రకాష్, రజిత, పిడికిడి గోపాల్ చౌదరి, శివ చౌదరి, ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్త ఎస్.ఎస్. కాలనీ పెద్దలు సంపత్ రెడ్డి, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

**కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** భారత జాతీయ కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నూతన జాతీయ అధ్యక్షులు వినోద్ జాఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, గద్వాల అధ్యక్షుడు వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్ రెడ్డి, సాయి కిరణ్, విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నటువంటి ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులుగా వినోద్ జాఖర్ ని ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా జాతీయ స్థాయి నుండి, గ్రామస్థాయి వరకు ఎన్ ఎస్ యు ఐ నీ బలోపేతం చేయడానికి వారికి అన్ని విధాలుగా తెలంగాణ నుండి అండగా ఉంటామని తెలియజేశారు. మీ నాయకత్వంలో జాతీయస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ మరింత బలోపేతం కావాలని, తెలంగాణలో గ్రామస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ ని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు పోవాలని తెలిపారు.

## తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడలు

**క్రీడలను ప్రారంభించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు**






**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు బుల్లెట్ శ్రీను మోదుగు వేలాద్రి కారుమంచి శ్రీనివాసరావు రుక్మారావు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు కోశాధికారి ఎం అజ్మీర్బేగ్ కాంపాటి వెంకటరమణ జిల్లా కోశాధికారి వి కనకారావు ఎస్ కే జానీ మియా జి రాంబాబు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించారు

## మూడు దశాబ్దాల ప్రజాసేవకు ఘన వీడ్కోలు..

**పంజుగుల వెంకన్న పదవీ విరమణ వేడుకలు హర్షాతిరేకంగా..**

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** మాడ్గుల మండలం కోలుకులపల్లి గ్రామానికి చెందిన పంజుగుల వెంకన్న రాష్ట్ర రహదారి రవాణా సంస్థలో 1992 సంవత్సరంలో వాహన చోదకుడిగా బాధ్యతలు స్వీకరించి, ఫిబ్రవరి 28న గౌరవప్రదంగా పదవీ విరమణ పొందారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో నిలకడగా సేవలందించిన ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఫలక్‌నామా, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం నిలయాలలో సేవలందించిన వెంకన్న విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని పలువురు అభినందించారు. సహోద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో పదవీ విరమణ మహోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ల గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు అనురాధ కిషన్ రెడ్డి, నరసయపల్లి గ్రామ సర్పంచ్ కొత్త పాండుగౌడ్, విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం మాజీ అధ్యక్షులు యాదయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వెంకన్న తన వృత్తిని దైవసేవగా భావించి ప్రజలతో కలివిడిగా మెలిగి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వెంకన్న ఉత్తరమ్మ దంపతులు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.



## జిల్లాలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




### మద్యం సేవించి పట్టుబడ్డ పదకొండు మంది పై కేసులు నమోదు

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.

### రాజశేఖర్ రాజు మిర్యాలగూడ డీఎస్పీ

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో, విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి.. మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, గత 24 గంటలుగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ సీఐతో పాటు, నలుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో భారీ వాహనాలు అయిన లారీలు, కంటైనర్లు, ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని, డ్రైవర్లకు బ్రెతలైజర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 3150 మంది డ్రైవర్లను తనిఖీ చేయగా, వారిలో 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు, ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం, జిల్లాలో నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. భారీ వాహనాల డ్రైవర్లు దీర్ఘకాల ప్రయాణాలు చేసే సమయంలో, మద్యం సేవించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రోడ్డు భద్రత పట్ల పోలీసులు కట్టుబడి ఉన్నారని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్‌రెడ్డి, పోయిల జీవన్‌దాస్, చిత్తారీ, గోల్కొండ లేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బిఆర్ సుమన్, గౌతమ్, జనార్ధన్, హరీష్, అనిల్‌కుమార్, బండారి సుదర్శన్, సాయికృష్ణ, అక్షయ్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# బీజేపీ, బీఆర్ఎస్‌లు దేవాలయాల వద్ద రాజకీయాలు చేయడం మానుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు





**గండిపేట(క్రైం మిర్రర్):** దేవాలయం వద్ద రాజకీయాలు చేయడం మానుకోవాలని ఇలాంటి చర్యలు చేయడం సబబు కాదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కోకాపేట్ శారదా పీఠాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలని గౌరవిస్తుందన్నారు. దేవాలయం వద్ద రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు.సమస్య వచ్చినప్పుడు పరిశీలించడం తెలుసుకోవాలని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సబబు కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాలయాలకు సంబంధించినటువంటి సమస్య ఉన్నప్పుడు దాని పరిశీలించడంలో ప్రతి విషయాన్ని స్వాగతించి పరిష్కరిస్తారన్నారు. ఏది ఏమైనా కోకాపేట శారధా పీఠం భూములని ఎటువంటి అపోహలకు పోకుండా ఖచ్చితంగా 100 శాతం వారిదే అని తెలిపారు. అదే విధంగా హైడ్రాకి సంబంధించిన మూసి పరివాహక ప్రాంతంలో కూడా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దానిపై కూడా ప్రజలకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుంటామన్నారు. బుల్డోజర్ ప్రభుత్వమని ప్రతిపక్ష నాయకులు అనడం కాదు ప్రజల వద్ద నిలబడి సమస్య పరిశీలించే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తుంది

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మూసీ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది







**గండిపేట(క్రైం మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోడర్ రాజ్యం నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మూసీ ప్రాజెక్టులో భాగంగా పెద్ద ఎత్తున తమ ఇళ్లను, భూములను, అపార్‌టమెంట్లను కోల్పోతున్న రాజేంద్రనగర్ ప్రాంతంలోని హైదర్షాకోట్, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధితులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు. మూసీ బాధితుల కోసం వారు నిర్వహించిన మూసీ దండి మార్చ్ పాదయాత్రలో మూడున్నర కిలోమీటర్ల పాటు అనేక మంది బాధితులను కలుస్తూ కేటీఆర్ ముందుకు సాగారు. అనంతరం మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లను కూలగొట్టడం, భూములను అమ్మడం, రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేయడం ఇదే రేవంత్‌రెడ్డి పాలన అన్నారు. మూసి పేరిట తాను చేస్తున్న స్కామ్ కోసం వేలాధి మంది ఇండ్లను రేవంత్‌రెడ్డి కూలకొడుతున్నారన్నారు. రెండు సంవత్సరాలు మీ ఇండ్లను భూములను కాపాడుకోండి మా ప్రభుత్వం వచ్చాక మీ ఇండ్లను ముట్టకుండా చూసే బాధ్యత తమదని ఆయన స్పష్టం చేశారు. మరో రెండేళ్లు తెలంగాణను కాంగ్రెస్ నుంచి కాపాడుకోవాల్ని అవసరం ఉందన్నారు. మూసీ బాధ్యత కుటుంబాలపైన కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులు ఆపాలన్నారు. ఒక్క రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని, ఈ పోరాటంలో భారత రాష్ట్ర సమితి వారికి అండగా ఉంటుందని, తిరిగి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా వేడుకున్నా, చివరికి పనిసాపల పట్ల కనికరం చూపాలని కోరినా... కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికే అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి 200 కోట్ల రూపాయలతో తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారని, ఇప్పటికే ఆయనకు ప్యాలెస్ లాంటి ఇల్లు ఉన్నదని, అయినా రేవంత్‌రెడ్డికి, రేవంత్‌రెడ్డి అన్నదమ్ములకు మాత్రం వందల కోట్ల ఇళ్లు కావాలి కానీ పేదలు, మధ్య తరగతి వారికి ఒక అపార్ట్‌మెంట్ ఉండకుండా ఎందుకు ఈ విధ్వంసం అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇళ్లను కూలగొట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో వందల మంది ఇళ్లు కూలగొట్టిన రేవంత్‌రెడ్డి అటు రామగుండం, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఇబ్బంది కలిగేలా, వారి జీవితాలను చిన్నాబిన్నం చేసేలా ఇళ్లు కూలగొడుతున్నారన్నారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపారని, ఇందు కోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారన్నారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 16 వేల కోట్ల రూపాయలతోనే మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని ఒక్క ఇల్లు పోకుండా డీపీఆర్‌ని కూడా సిద్ధం చేశామని తెలిపారు. కేవలం సుందరీకరణ మాత్రమే కాకుండా రోడ్లతో పాటు ఫై?ల ఓవర్లను కూడా మా ప్రణాళికలో ఉంచామని, కానీ ఎక్కడా కూడా ఒక్క ఇల్లుకు ఇబ్బంది కాకుండా చూశామన్నారు. అలాంటి అంశాన్ని పక్కన పెట్టి లక్షన్నర కోట్ల రూపాయల దోపిడి కోసం వేల మంది ఇళ్లను ధ్వంసం చేస్తూ రేవంత్‌రెడ్డి కొత్త స్కామ్‌కి తెరలేపారన్నారు. మూసీ బఫర్ జోన్‌కి సంబంధించి రకరకాల మాటలు చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అపార్ట్‌మెంట్లకు పర్మిషన్ ఇచ్చిందని, మరి అలాంటి అధికారుల పైన, ఆనాడు అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఏమో జాతీయ స్థాయిలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడిపిస్తుందని విమర్శలు చేస్తారని, స్వయంగా తమ సొంత ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న బుల్డోజర్ రాజ్యం గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. మరో వైపు మూసీలో ఇళ్లు ఉన్నాయని అబద్దాలు చెప్తూ ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత మంత్రులు, తమ పార్టీ ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫామ్‌హౌస్‌లు, విల్లాలను, ఇళ్లను ఎందుకు ముట్టుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ నడుపుతున్నాడని, అందుకే ఇన్ని రకాల ఇబక్బందులు వస్తున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి భూ బకాసురుడి నుంచి ఈ బ్రోకర్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. మూసీ బాధితుల కోసం భారత రాష్ట్ర సమితి అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. వీరికి సంబంధించిన న్యాయ పోరాటంలోనూ పార్టీ అండా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి మూసీ ప్రాజెక్టు కోసం వేల మంది ఇళ్లను కూల్చడం ఆపేయాలని, మరోవైపు తమ ఎమ్మెల్యేలను, నాయకులను పంపి బెదిరింపులకు దిగడం మానేయాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు, ఇండ్లకు బదులు డబ్బులు ఇస్తామని మోసం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు లొంగకుండా ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు




గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా శంషాబాద్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకుల సమక్షంలో కార్తీక్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, దేవరాంపల్లి బుచ్చిరెడ్డి, కోలన్ ప్రదీప్ రెడ్డి, చిన్నగండు రాజేందర్, మాడపాటి పరమేశ్వరి నరేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, వీరమళ్ళ హన్మంత్ ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి ,గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.

# పర్మిషన్లు ఇచ్చింది బీఆర్ఎస్ సర్పంచ్‌లు, కార్పొరేటర్లే

## హైదర్షాకోట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరివి గణేష్



**గండిపేట(క్రైం మిర్రర్):** తప్పు చేసేది బీఆర్ఎస్... నిందలు మాత్రం కాంగ్రెస్ పై వేయడం దిక్కుమాలిన చర్య అని హైదర్షాకోట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరివి గణేష్ ఆరోపించారు. కేటీఆర్ గత పది ఏళ్ల నుంచి మీ ప్రభుత్వం ఉన్న సమయంలో మీ బీఆర్ఎస్ సర్పంచ్‌లే, కార్పొరేటర్లే మూసీ ఆనుకోని ఉన్న ఇండ్లకు పరిమిషన్‌లు ఇచ్చారన్నారు. ముందు వాన్ని పట్టుకోని తన్నండి పర్మిషన్ ఇయ్యకుంటే ఆ వెంచరే కాకపోవు, మీరు ఇలా వచ్చి ధర్నాలే చేయకపోతుండే కదా అన్నారు. ఒక ప్రజాప్రతదినిధి కనీసం జ్ఞానం లేకుండా మూసీని ఆనుకోని ఇండ్లకు కూడా పర్మిషన్ ఇచ్చారన్నారు. సెక్రటరీ లేకున్నా దొంగ సతకాలు పెట్టి పర్మిషన్‌లు ఇచ్చి అమాయకులైన ప్రజలను మోసం చేసి మరి ఏం తెలియనట్లు బీఆర్ఎస్ ధర్నాలు చేస్తుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మీరు రేపు ప్రజల మధ్యలో అడగండి పర్మిషన్ ఎవరు ఇచ్చారు అని అన్నారు. ఇప్పుడు కాదు మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మూసీ ప్రణాళిక వచ్చింది అది చూసి కూడా పర్మిషన్ ఇచ్చారన్నారు. ఇది ఎంత వరకు న్యాయమో మీకే వదిలేస్తున్నానన్నారు. విగ్నేశ్వర కాలనీ వాసులకు, కార్వీవెల్ వాసులకు, డ్రీమ్ హోమ్స్ వాసులకు ఈ ఇండ్లకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు ఎవరి ఆధ్వర్యంలో ఇళ్లకు పర్మిషన్ వచ్చినావో నిలదీయాలని ఆయన ప్రశ్నించారు.

# ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే

## ప్రజల ముంగిటకే పారదర్శక సేవలు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ కార్యాలయాలు ప్రై వేట్ అద్దె భవనాల్లో కాకుండా ప్రభుత్వానికి చెందిన సొంత భవనాల్లోనే నిర్వహించాలన్న ప్రభుత్వ ఆశయం మేరకు మెరుగైన సేవలు ప్రారంభిస్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. రాజేంద్రనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం గండిపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం బండ్లగూడ జాగీరు హిమాయత్‌సాగర్‌లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోకి మార్చడంతో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. అద్దె భవనాల్లో ఇరుకుగా ఉన్న కార్యాలయాలను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చడం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయన్నారు. అన్ని వసతులతో కూడిన ఈ భవనాలు ప్రజలకు మరింత చేరువగా ఉంటాయన్నారు. భారీగా చెల్లిస్తున్న అద్దెల భారాన్ని తగ్గించడం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రాంగణాల్లోనే పరిపాలన సాగించడం వల్ల జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

## మన ఊరి న్యూస్ సీఈవో మసున లక్ష్మణ్ కుమార్




గండిపేట(క్రైం మిర్రర్): పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని మన ఊరి న్యూస్ సీఈవో మసున లక్ష్మణ్ కుమార్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జల్ పల్లి డివిజన్, శ్రీరామ కాలనీలో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఇంట్లోని చెత్తను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ మునిసిపల్ సిబ్బందికి మాత్రమే చెత్తను అందజేసి రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. రోడ్లపై చెత్త వేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు ప్రజలు వివిధ రోగాల బారిన పడుతూ.. అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒకరిద్దరు చేసే తప్పిదాల వల్ల ప్రజలందరూ ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.. అందువల్ల ప్రజలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భవిష్య స్కూల్, కోటి విద్యాలయం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్



**భువనగిరి, మార్చి 01(క్రైమ్ మిర్రర్):** అధికారంలోకి వస్తే మహిళలకు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున పాటు పడతామని చెప్పి హామీలు ఇచ్చి గెలిచిన రెండు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి విమర్శించారు. ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి ఐద్వా నాయకత్వంతో కలిసి సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి కింద నెలనెలకు మహిళలకు రూ.2500 ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పింఛన్ పెంపు వంటి హామీలేవి అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదని అన్నారు. డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని నేటికీ ఇవ్వడం లేదని, గ్యాస్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా అమలు చేయలేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయడం లేదని ఈ ఆర్టీసీ బస్సు కూడా అన్ని గ్రామాలకు రావడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. నాటి మనువాద సిద్ధాంతాన్ని మళ్లీ తీసుకొచ్చి మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే ఆలోచనలను చేస్తున్నదని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, విషయము పథకాల అమలు కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల సహాయ కార్యదర్శి కొండ హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షురాలు కూకుట్ల చొక్కాకుమారి, గ్రామానికి సంబంధించిన కొండ శోభారాణి, రాంపల్లి కృష్ణవేణి, రాంపల్లి కలమ్మ, ఎడ్ల జ్యోతి, ఎడ్ల పుష్ప, ఎడ్ల సునీత, ఆకారం తులసమ్మ, బొజ్జ హేమలత, మెరుగు సుశీల, మెరుగు మహేశ్వరి, గౌటి మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ముప్పై ఏళ్ల ముచ్చట..

### 1995-96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** కాలం వేగంగా కదిలిపోవచ్చు, కానీ బాల్య స్నేహాలు, గురువుల బోధనలు ఎప్పటికీ మరువలేనివని, నిరూపించారు 1995-96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు. తాము పాఠశాల విద్య పూర్తి చేసుకుని ముప్పై ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఆదివారం స్థానిక ట్రంకిల్ రిసార్ట్‌లో అత్యంత వేడుకగా, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.

**గురు వందనం - మధుర స్మృతులు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.. మల్లప్ప, తిరుపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, బాలరాజ్, రవీంద్రరావు, కమలాకర్ రెడ్డి, కేశవులు, ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో కప్పి, జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతను చాటుకున్నారు.

- ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. ముప్పై ఏళ్ల తర్వాత కూడా, విద్యార్థులందరూ ఇలా ఒకే వేదికపైకి రావడం, తమను గుర్తుంచుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు తమ పాఠశాల రోజుల్లోని అల్లరిని, జ్ఞాపకాలను, నెమరువేసుకుంటూ రిసార్ట్‌లో సందడి చేశారు. ?ఈ సమ్మేళనంలో
- జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్, • పిఎన్ఆర్ హైస్కూల్, • సాయిరాం స్కూల్,

చెందిన 1995-96 బ్యాచ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడంలో లింగోటం ఎడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, మాస చంద్రశేఖర్, జైపాల్ రెడ్డి, పోనుగోటి వంశీధర్ రావు, బొడ్డు వెంకటయ్య, మామిడి వెంకటేష్, కట్కూరి శివరాం, జిల్లా శ్రీనివాస్ తదితరులు కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు కవిత, రాణి, జయశ్రీ, మంజుల, సతీష్, బాలాజీ, తిరుమలేష్, వెలుగు శ్రీనివాస్, ఇతర మిత్రులు పాల్గొని పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ?చివరగా అందరూ కలిసి భోజనాలు చేసి, గ్రూపు ఫోటోలు దిగుతూ మళ్ళీ కలుస్తామనే ఆశాభావంతో విడిపోయారు. ముప్పై ఏళ్ల తర్వాత జరిగిన ఈ కలయిక అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.




## స్నేహితురాలి కూతుళ్లకు బాల్య మిత్రుల చేయుత

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** చిన్ననాటి స్నేహితురాలు అనారోగ్యంతో మృతి చెందగా స్నేహితురాలి ముగ్గురు కూతుళ్ల దీనావస్థను తెలుసుకున్న బాల్యమిత్రులు కూతుళ్లకు ఆర్థిక భరోసా అందించి స్నేహమంటే ఇదేరా అని చాటి చెప్పారు. వివరాలలోకి వెళ్తే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొదమగుండ్ల మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతురాలికి ముగ్గురు కూతుర్లు అమూల్య. అక్షయ. లాస్య ఉన్నారు. తల్లి మరణంతో చిన్నారుల దినవస్థను తెలుసుకున్న మరియమ్మ బాల్యమిత్రులు చలించారు.బాల్య మిత్రులందరూ విరాళాలు ప్రకటించి ముగ్గురు పాపల పేర్ల మీద 90 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో కట్ల వీరేష్. బొడ్డుపల్లి ముత్తయ్య. పొన్నం మురళి,మేడిపల్లి అశోక్.ఇమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డి. ఏనుగతల రవి.పిట్టల సుధాకర్.బద్దం జ్యోతి.బిక్కి సంధ్య. యాస జ్యోతి. మరియమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన యువ నాయకుడు పరమేష్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీఆర్ఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ జన్మదిన వేడుకలు ఎల్బీ నగర్ పరిధిలో ఉన్న అనాథ విద్యార్థి గృహంలో చిన్నారుల నడుమ అట్టహాసంగా జరుపుకున్నారు. జన్మదిన సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అక్కడ నివసిస్తున్న చిన్నారులకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి అభ్యాసం, సంక్షేమం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంబాల పరమేష్ మాట్లాడుతూ.. సమాజంలో అనాధ విద్యార్థుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత చూపాలని, వారి భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అను మాస్పల్లి సర్పంచ్ డాన్ శ్రీను, వాసుదేవపూర్ ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు దేవుల నాయక్, ప్రశాంత్, సిద్ధి గారి దాసు, బొర్ర మల్లేష్, శంకర్, భాస్కర్, రమేష్, శేఖర్, శివ, రాజా, శ్రీకాంత్, సాయి, రాఘవేందర్, రాజు, మహేష్, రవి స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగ రథయాత్ర

**కుత్బుల్లాపూర్, మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్ విశ్వ జన కళా మండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్ జి ఆధ్వర్యంలో పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం రథయాత్ర కార్యక్రమం తెలంగాణ 33 జిల్లాల వ్యాప్తంగా తిరుగుతున్నవి ఈ రథయాత్రకు తెలంగాణ సామాజిక సంఘాలు కౌలు కళాకారులు మేధావులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అతిరథ మహారథులు కు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నందుక హృదయపూర్వకంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ సూరారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు భవనంలో పెద్దలందరి సమక్షంలో ప్రారంభమైన ఈ రథయాత్ర ఏప్రిల్ 14వ తారీఖున అమర నిరాహార దీక్ష పూనుకుంటుందన్ని అప్పటిలోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పాఠంశంలో చేరుస్తున్నట్టు ప్రకటించాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, డాక్టర్ జీలకర్ర శ్రీనివాస్, మాలమహానాడు చెన్నై, టీవీపీఎస్ కైలాస్ బాబు, తెలంగాణ శ్యామ్,వివిధ రాజకీయ పార్టీ అతిరథమహారథులందరూ పాల్గొని ఈ రథయాత్ర నీ ప్రారంభించారు. ఈ రథయాత్ర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఈటెల రాజేందర్ కి ధన్యవాదాలు తెలుపుతూ ఈ యాత్ర ముందుకు కొనసాగుతుంది.





## బాబుల్‌రెడ్డినగర్‌లోని విద్యానికేతన్ హై స్కూల్‌లో సైన్స్ డే దినోత్సవం

### పాల్గొన్న ఎంఈవో శంకర్‌రాథోడ్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యతో పాటు నైపుణ్యాన్ని అందిపుచుకోవడం ఎంతో ముఖ్యమని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. కాటేదాన్ డివిజన్‌లోని బాబుల్‌రెడ్డినగర్‌లో గల విద్యానికేతన్ హై స్కూల్‌లో నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకల్లో ఎంఈవో శంకర్‌రాథోడ్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకోని విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, పౌర శక్తి కాలుష్య నివారణ, రోబోటిక్స్ వంటి అంశాలపై విద్యార్థులు తయారు చేసిన నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల ల్యాబ్‌లో విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాలను స్వయంగా చేసి చూపిస్తూ వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను వివరించారు. సైన్స్ మన నిత్య జీవితంలో ఎంత ముఖ్యమైనదో, మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథాన్ని ఎలా అలవర్చుకోవాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్‌రాజ్‌యాదవ్, వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, రామకృష్ణ, జె.సునీల్, సింహాద్రి, అనిల్, రిషి, బొంబాయి రవి, అశోక్‌కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 2-3-2026

# ఒంటరి మహిళలకు భరోసా కలిపిస్తున్న మదర్ ఫౌండేషన్ చైర్పర్సన్ బొజ్జ సంధ్య రెడ్డి






**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎస్ వి కన్వెన్షన్ హాల్ లో ఒంటరి మహిళలకు భరోసా కోసం మనం టీవీ సహకారంతో మదర్ ఫౌండేషన్ చైర్పర్సన్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ వి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం రోజు ఉదయం:11-30 నిమిషాలకు ఒంటరి మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు.
ఈసమావేశంలో మదర్ ఫౌండేషన్ చైర్పర్సన్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరి సమస్యలు మనం టీవీ వారికి మనోజ్ వివరించడం జరిగింది.అలాగే ప్రతి ఒక్క మహిళ కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్నారు. ఒంటరి మహిళకు కుట్టు మిషన్లు ఇవ్వాలని మనంటీవీ వారి ద్వారా కోరడం జరిగింది.మదర్ ఫౌండేషన్ లో ఒక మహిళ ముగ్గురు పిల్లలు భర్త దివ్యాంగులు వారి సమస్య తెలుసుకొని వారికి ఒక కుట్టు మిషన్ సంధ్య రెడ్డి ఇవ్వడం జరిగింది. అలాగే వచ్చిన ఒంటరి మహిళలకు మనంటీవీ తరపున వారి జీవితాల్లో వెలుగు నింపటానికి ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్ ఇప్పిస్తానని వారు హామీ ఇచ్చారు.అలాగే ఒంటరి మహిళలు వాళ్ళ కుటుంబ పోషణకోసం బాధలు పడుతున్నారు. వారి పిల్లలకు చదువులు చదివించే సమయంలోను ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.కొందరు చదువుకున్న వారు జాబులు కావాలని అడుగుతారు. కొందరేమో ఆర్థిక స్తోమత లేక సమస్యలతో బాధపడుతూ ఒక్కొక్కరిది ఒక్కొక్క సమస్య చాలా బాధాకరంగా ఉంది. వారందరికీ తోడ్పాటుగా ఉండి మనోధైర్యం చెప్పిన సంధ్య .ఈ విషయాన్ని ప్రభుత్వం తరఫున ఈ ప్రాంత ఎమ్మెల్యే, ఎంపీని ఒంటరి మహిళల తరపున వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సంధ్య కోరడం జరిగింది. మదర్ ఫౌండేషన్ తరఫునగాని వారికి ఏదో విధంగా న్యాయం చేస్తానని అన్నారు. ఒంటరి మహిళలు 110 మంది పాల్గొన్నారు. స్టేట్ కోఆర్డినేటర్స్ పావని,శిరీష, జ్యోతి,వసంత,సాయిరాం,సావిత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,ఎండి కరీం,పుట్ట శివ మనోహర్,హీరాకార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డికి ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు అహర్నిశలు కృషి చేసి, అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి మున్సిపాలిటీలో ఒంటరి పోరాటం చేసి, 6 వార్డుల లో తమ కౌన్సిలర్స్ గెలిచిన శుభ సందర్భంగా వారికి హృదయ పూర్వక హార్థిక శు భాకాంక్షలు,అభినందనలుతెలియజేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్,మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య, మాతంగి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రాములు, పగిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలోని శ్రీ గౌతమ్ హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్




**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభవెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో ఉపయోగపడతాయని కె.అశోక్‌యాదవ్ మరియు మాజీ కౌన్సిలర్ ఉషారాణి పేర్కొన్నారు. నార్సింగి శ్రీ గౌతమ్ హై స్కూల్‌లో సైన్స్ డేను పురస్కరించుకోని శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యార్థులు తయారు చేసి ప్రాజెక్టులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు, రాము, పాఠశాల కరస్పాం డెంట్ డి.రవికుమార్, ఎన్.స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలతరంగ్ ప్లే అండ్ ప్రీ స్కూల్ 13వ వార్షికోత్సవం

**కూకట్ పల్లి, మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని బాలతరంగ్ ప్లే అండ్ ప్రీ స్కూల్‌లో 13వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల హర్షధ్వానాలతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్టీ అప్పీళ్ల ట్రైబ్యునల్ న్యాయ సభ్యులు, హాజరై యూకేజీ విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆంజనేయనగర్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు శ్రీకృష్ణ మూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.కే. మార్ఫహాన్, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు అందించడమే లక్ష్యమని తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ సాధన అమర వీరులకు ఘన నివాళులు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మాదిగ అమర వీరులు,మిలిటెంట్ ఉద్యమకారుల పోరాటాల ఫలితశీగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందనీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుష రాములు మాదిగ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుశరాములు మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని, వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదావ శత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ. దామోదర్ మాదిగ మహేష్ మాదిగ లు ఉన్నారని, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జిలో గాయపడి మృతి చెందిన భారతి మాదిగ మిలిటెంట్ పోరాటం వెలకట్టలేనిదని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు




కాలి తీవ్ర గాయాలతో మర్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2017 నవంబర్ 6 తేదిన ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగానే నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన ధర్నాలో పోలీసుల చార్జీలో గాయపడి స్పృహ తప్పి మృతి చెందిన దర్శనాల భారతి మాదిగ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది ఎంతోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని మరియు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఈ విజయాన్ని త్యాగధనులైన మాదిగ అమరవీరులకు. ఉద్యమకారులకు. అంకితం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఇరుగు వెంకట్ మాదిగ మొండికత్తి పరుశరాములు మాదిగ మల్లయ్య మాదిగ మిర్యాల చిరంజీవి మాదిగ మొండికతి రాంబాబు మాదిగ హుస్సేన్ మాదిగ వెంకన్న మాదిగ ఉప్పలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు .

## బోయిన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### బోయిన్ పల్లి డివిజన్ లో భారీ రాజకీయ ప్రకంపనలు.




**కూకట్ పల్లి, మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ శివానంద్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోవడం, అలాగే ఆ పార్టీలో అంతర్గత కలహాలు పెరిగి అనిశ్చితి నెలకొనడంతో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల నాయకులకు కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం వల్ల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల హృదయాలను గెలుచుకోవడం అలాగే జరుగుతున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి పార్టీకి ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఇప్పటికే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరచడంలో మొదటి స్థానంలో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండు గల యాదగిరి, శేరి సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, రమేష్,రాజేందర్ ,అస్లాం, అశోక్ ,మల్లికార్జున, శ్రీరాములు,లక్ష్మయ్య, మేకల రమేష్ ,కుక్కల రమేష్, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలపై బస్తీ బాటలో ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి,మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఆల్విన్ ఫేస్ వన్, వాంబే కాలనీ లో స్థానిక ప్రజలతో కలిసి ఎర్రబెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ఈ వాంబే కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ డ్రైనేజీ వెవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ నీళ్లు మరియు మంజీరా నీళ్లు రోడ్ల మీద పొంగి పొర్లుతుండడంతో ప్రజలు విష జ్వరాలతో అనారోగ్యాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఇప్పటికైనా సమందితగా అధికారులు తక్షణమే స్పందించి సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. లేకపోతే మేమే స్వయంగా ప్రజలతో కలిసి సిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నాకి కూర్చుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, ఈ ఎస్ ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ అమరవీరుల దినోత్సవం

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు జోహార్లు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ప్రతినిధి,మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ - ఎంఎస్పి,ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణ పేదల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో సామాజిక న్యాయం జరగాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి తరతరాల జాతిలోని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చి ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని ప్రమాణం చేశాం నేడు ఆ ప్రమాణం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చాం అని ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళు లు అర్పిద్దాం వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదాం అని అమరుల త్యాగాలను స్మరించుకుని పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సబ్బండ వర్గాల మద్దతు తీసుకోని తిరిగి సమాజ మేలుకోసం ఎమ్మార్పియస్ ఆరోగ్యశ్రీ,వికలాంగుల,వృద్ధుల,

వితంతువుల పెన్షన్ల పెంపు కోసం ఉద్యమాలు చేసి ఫలితాలు సాధించిపెట్టిందని,తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించందని అన్నారు. భవిష్యత్ లో సబ్బండ వర్గాలను ఏకం చేసి మహాజన రాజ్యం సాధించడం కోసం ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,బీసీ సంఘం నాయకులు తవిటి రాజు, స్వామి గౌడ్,పట్టణ నాయకులు కానుకుంట్ల మహేష్ మాదిగ,మందుల కృష్ణం రాజు మాదిగ,ఎం శ్రీధర్ మాదిగ, మహేందర్ రెడ్డి, పి మల్లయ్య, ఇంజమూరి నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు



**కుత్బుల్లాపూర్, మార్చి 01 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తించి త్వరలో సబ్ కమిటీ వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేయడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించే సబ్ కమిటీ కాలయాపన చేయకుండా రెండు నెలలు లోపే రిపోర్ట్ ఇవ్వాలని ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఉద్యమకారులకు కావలసిన డిమాండ్స్ ను పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు, ప్రతి ఉద్యమకారునికి 25 వేలు పెన్షన్, విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగులలో ఐదు శాతం రిజర్వేషన్, హుస్నాబాద్ లో ఉద్యమకారులను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించాలి. ఉద్యమకారులకు బస్సు, రైలు సౌకర్యం ఉచితంగా కల్పించాలని, ఒక హెల్త్ కార్డు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల కోసం హైదరాబాదులో ఉద్యమకారుల భవనం నాలుగు ఎకరాల స్థలం కేటాయించాలని, ఉద్యమంలో ఉన్న ఎఫ్ ఐ ఆర్, జైలుకు వెళ్లిన ఉద్యమకారులతో పాటు బైండోవారిలో ఉన్న ఉద్యమకారులను కూడా గుర్తించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అంకుషావలి, పట్టణ అధ్యక్షులు ఐలేని సంజీవరెడ్డి, సైదాపూర్ మండల కన్వీనర్ వస్తాదుల సదానందం, శ్రీరామ్ శెట్టి శ్రీనివాస్, గడ్డం స్వామి, వాల్వోజు జగదీశ్వర చారి, గంగం శ్రావణ్ కుమార్, రోడ్ల భాగ్య, వేలూరు స్వాతి, గుంటుపల్లి లక్ష్మి నియోజకవర్గ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం

## దంతూరి సత్తయ్యకు 1977-78 బ్యాచ్ బాల్యమిత్రులు సన్మానం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆదివారం రోజు 1977-78 విద్యా సంవత్సరం జెడ్ పి హెచ్ ఎస్ వలిగొండలో విద్యనభ్యసించిన బాల్య మిత్రులు ఇటీవల రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన దంతూరి సత్తయ్య కు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు రిజిస్టార్ శ్రీధర్ రావు హాజరైనారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొమిరెల్లి నాగిరెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు అందరం కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మన బాల్యమిత్రుడు ఇటీవల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పదవి బాధ్యతలు స్వీకరించిన దంతూరి సత్తయ్య కు సన్మానం చేసే కార్యక్రమానికి బాల్య మిత్రులు ఆసరాయినందలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీధర్ రావు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అలనాడు విద్యనభ్యసించిన విద్యార్థుల బాగోగులు తెలుసుకుంటూ ఇలాంటి ఆత్మీయ సమావేశాలు ప్రతి సంవత్సరం నిర్వహించుకుందామని ఈ ఆత్మీయ సమ్మేళనానికి మిత్రులందరికీ హాజరు కావాల్సిందిగా బాల్య మిత్రులను కోరారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య శాలువాతో ఘన సన్మానం చేసి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మజీద్, నకిరే కంటి మొగులయ్య బాలరాజు లు హాజరై హైకోర్టు రిజిస్ట్రార్ శ్రీధర్ రావుకు ఘన సన్మానం చేశారు. అనంతరం బందారపు లింగస్వామి మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఇలాగేకొనసాగిద్దామని ప్రతి సంవత్సరం అందరు హాజరు కావాలని ఆయన మిత్రులు కోరారు,మన బ్యాచ్ విద్యార్థులు అందరం కలిసి సేవా కార్యక్రమం లాంటివినిర్వహించాలని ఆయన అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సమావేశపరిచిన బాలశౌరి,నాగిరెడ్డి, శోభ తదితరులు పూర్వ విద్యార్థులను సమీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క యాదయ్య,తొండల సత్యనారాయణ పోలు నాగయ్య, వెంకటేశం బాలగోని బిక్షపతి,రాపోలు రవిశంకర్,కందుల నరసింహ,రాచమల్ల ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ రాంబాగ్ నుంచి శ్రీ శ్యామ్ మండల్ శోభయాత్ర



గండిపేట(క్రైం మిర్రర్): అత్తాపూర్‌లో హైదరబాద్ శ్రీ శ్యామ్ మిత్ర మండల్ ఆధ్వర్యంలో ఫాల్గుణ ఏకాదశి సందర్భంగా సూరజ్ గఢ్ శ్రీ శ్యామ్ నివాస్ యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్‌లోని సూరజ్ ఘర్ ధామ్ నుంచి తీసుకువచ్చిన ప్రాచీన శ్యామ్ నిశాన్‌ను రాంబాగ్ రామ్‌మందిర్‌లో ప్రతిష్టించారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం యాత్ర రాంబాగ్ నుంచి ప్రారంభమై పలు ప్రాంతాల గుండా కాచిగూడలోని శ్రీ శ్యామ్ మందిర్‌కు చేరుకుంది. 11 సంవత్సరాల నుంచి ఈ యాత్రకి వివిధ ఉపాధి చేసుకునే వారు కూడా ఈ యాత్రకి ఒక కన్నుల పండుగగా జరుపుకుంటామని ప్రతి ఒక్కరు హైదరబాద్ ప్రాంతాలలో ఉన్నప్పటికి శ్యామ్ మిత్ర మండల ఆధ్వర్యంలో శ్యామ్ నిషాన్ యాత్రకి అందరూ కలవడం యాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ముందుకు కొనసాగడం చాలా సంతోషకరమని భక్తులు తెలిపారు. ఈ ర్యాలీలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరం హింధూ ధర్మం ప్రతి ఒక్క పూజా కార్యక్రమాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వారైనప్పటికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఈ యాత్రలో పాల్గొనడం చాలా సంతోషకరమని తెలిపారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగుడెం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు


**క్రైమ్ (మిర్రర్ బ్యూరో ):** నేలకొండపల్లి మండల పరిధిలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు మండల విద్యాశాఖ అధికారి బి చలపతి రావు హాజరయ్యారు విద్యార్థులు బంక మట్టితో తయారుచేసిన దాదాపు రెండు వేలకు పైగా సీడ్ బాల్స్ ను తయారు చేశారువిద్యార్థులు మట్టితో చేసిన అలంకరణ వస్తువులను సైన్స్ రంగోలి లో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించాలి అనేవిషయాన్నితెలియజేస్తూ సైన్స్ రంగోలిని విజయవంతం చేశారు నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం యొక్క పాత్ర అనే అంశంపై డిబేట్ కాంపిటేషన్ నిర్వహించారు మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనలు నమూనాలు మరియు ప్రయోగాలు విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబిస్తాయి విద్యార్థులు పరిశోధన దృక్పథంతో ముందుకు సాగాలని సైన్స్ ద్వారా సమాజానికి సేవ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన పరిశోధన శక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ పర్యావరణానికి మేలు చేస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని కోరడం జరిగింది అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే విశాల జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త ఇనుముల వెంకటేశ్వర్లు సైన్స్ ఉపాధ్యాయులు రుక్మిణి ఉపాధ్యాయులు వెంకన్న బసవేశ్వర రావు నాగుల మీరా తారా బేగం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఐలాపూర్‌లో కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ విజయవంతం

- 59 జట్ల ఉత్సాహపూరిత పోటీలకు ముగింపు
- ఐలాపూర్ వారియర్స్ విజేతగా అవతరణ
- ఫైనల్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్
- యువత క్రీడలవైపు మళ్లాలంటూ నాయకుల పిలుపు
- క్రీడాస్ఫూర్తి పెంపొందించిన మాణిక్ యాదవ్
- ఐలాపూర్‌లో క్రీడోత్సవ వాతావరణం
- విజేతలకు బహుమతులు అందజేసిన ఆదర్శ్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 01: అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ యువనేత మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 59 జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఐలాపూర్ వారియర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. పాండు 11 జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్వర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగనాథ్ రెడ్డి, యువనేతలు మెరాజ్ ఖాన్, శ్రీనివాస్ యాదవ్, శివ, శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన మాణిక్ యాదవ్‌ను స్థానిక నాయకులు, క్రీడాభిమానులు అభినందించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.







# ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం హర్షనీయం

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** సమాజ సేవలో భాగంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత శిభిరాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. కాళీమందిర్ ప్రాంతంలోని బండ్లగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. యోగక్షమం వహామ్యహం చారిటబుల్ ట్రస్ట్, సాదూరం కంటి ఆసుపత్రి సారధ్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కంటి శుక్లాలతో బాధపడుతున్న నిరుపేదలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇలాంటి శిభిరాలను ఏర్పాటు చేసి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రజలు సైతం ఉచిత శిభిరాలను సద్వినియోగం చేసుకోని ముందుకుసాగాలన్నారు. ప్రై వేటు ఆసుపత్రులకు వెళ్లి ఈ పరీక్షలు చేయించుకుంటే ఖర్చు అధికంగా అవుతాయన్నారు. ఈ సందర్భంగా నీరుడు శేఖర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల సహకారం, భాగస్వామ్యంతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలు సార్ధకమవుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం కోసం మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. కంటి శుక్లాలు తదితర కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని వైద్య సేవలు పొందాలని ఆయన ప్రజలను కోరారు. నిపుణులైన కంటి వైద్యులు శిభిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాల సమస్య ఉన్న వారిని గుర్తించారని తెలిపారు. ఈ శిభిరంలో మొత్తం 356 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా అందులో 200 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 20 మందికి కంటి శుక్లాల(కాటరాక్ట్) ఆపరేషన్ కాగా 10 మందిని సాదూరం కంటి ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన రోగులకు డాక్టర్ల సూచన మేరకు సోమవారం కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించన్నునట్లు తెలిపారు. ఆపరేషన్‌తో పాటు అవసరమైన ముందు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన యోగక్షేమం వహామ్యహం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కృష్ణమూర్తి, సాదూరం కంటి ఆసుపత్రి సీఈవో అబ్రహర్, వైద్య బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మహాలింగం, భీమార్జున్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, బండ్లగూడ జాగీరు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు మహేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి పవన్‌సాయి, ప్రవీణ్‌గౌడ్, అభినయ్‌గౌడ్, టి.నర్సింగ్‌రావుగౌడ్, టి.గోపిగౌడ్, వై.సాయికుమార్‌యాదవ్, నీరుడు కిరణ్, గణేష్‌గౌడ్, సాయిరెడ్డి, ప్రేమ్‌కుమార్, ఈగ లక్ష్మణ్, సందీప్‌యాదవ్, గంగని అరుణ్, ఉదయ్ తదతరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్-చార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఏరోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తా, గగన్‌పహాడ్ గ్రామంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన త్యాగాలు, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ, వీర్లపల్లి నవీన్ కుమార్, సరికొండ దుర్గేష్, బండ్ల నరేందర్, నగేష్, గిరిబాబు, తిరుపతి రెడ్డి, రవీందర్, సలీం ఐకాన్, వెంకట్ రెడ్డి, తెప్ప అరుణ, మంజుల, అండాలు, దేవదాస్, గౌతమ్,కమల్,ఖాదర్, సుల్తానా,రజియా, ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయితేజ, యాదగిరి, అశ్వక్, రమేష్, అఖిరానందన్, సందీప్ రెడ్డి, ప్రతిక్ రెడ్డి, నవదీప్, దిలీప్, సంతోష్, పవన్ రెడ్డి, జనార్ధన్,విజయ్, హనుమాన్, లక్ష్మయ్య, లక్కీ, షఫీ, రాజేష్, దీపక్, సారంగపని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ

## వార్షిక మహోత్సవానికి విచ్చేయాలని ఆహ్వానం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ పాలకవర్గం ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను నకిరేకల్ లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 4వ తేదీన జరిగే దేవస్థానం 23వ వార్షిక మహోత్సవానికి విచ్చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఎమ్మెల్యే ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్సవాలను ప్రారంభించాలని ఆహ్వానించారు. వార్షిక మహోత్సవం కరపత్రాలను ఎమ్మెల్యేతో ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో... అర్చకులు వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం బుద్ధ విమల కృష్ణమూర్తి వరకాంతం నరసింహారెడ్డి రుద్రారం లింగస్వామి జిట్టా సాయిలు వనమా నిఖిల్ కుమార్ నాయకులు బెల్లి సత్తయ్య, పన్నాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసలైన తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగాలి

## తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములుక సురేష్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలుపరిచేలా ప్రభుత్వంపై తగు ఒత్తిడి తేవాలని తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ముల్క సురేష్ అన్నారు. నిన్న ఖమ్మం విచ్చేసిన తెలంగాణ ఉద్యమ సారథి నాటి జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి అసలైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం నెలకు 25 వేల రూపాయల పెన్షన్ ఉచిత రవాణా హెల్త్ కార్డు పిల్లలకు ఉచిత విద్య మరియు వంటి తగు సౌకర్యాలు అందేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకునే దిశగా పయనిస్తుందని అసలైన ఉద్యమకారులకు తగు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని అసలైన ఉద్యమకారుల గుర్తింపుకు తగు విధివిధానాలు ప్రభుత్వం రూపొందించడానికి సహకరిస్తామని అన్నట్లు ములక సురేష్ తెలిపారు.



# మఠాలు, పీఠాలపై దాడులు సహించం

- విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి
- ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరిక
- మఠంపై దాడులకు దిగడం హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరచడమే
- స్వామీజీలను అవమానించేలా చర్యలు చేపట్టడం తీవ్ర అభ్యంతరకరమని ఆక్షేపణ
- పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి గారితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు. శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం.....

- రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు. వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు వెలుగుమట్ల బాధితులు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాలకు ఒకే సముదాయం ఈ పాఠశాల : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మేం చిన్ననాడు చదువుకునేటప్పుడు బడిలో కులాల గురించి తెలియదు**

**దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది**

**స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది**



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామ పంచాయతీలోని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమిపూజ చేసారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి. వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు అని గుర్తుకు తెచ్చారు .మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదు.అన్ని కులాల అన్ని మతాలవారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలే,ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు అన్నారు.గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది.కొందరికి బర్లిచ్చారు కొందరికి గొర్లిచ్చారు కొందరికి చేప పిల్లలు ఇచ్చారు..కానీ నాణ్యమైన విద్యను అందించలేదు.విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది .ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది.గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయి తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారుప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు.విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది. కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి.బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది. బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి. మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకురావాల్సి ఉంది .విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది. .హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు.

నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం .ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..**

ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి శుభాభినందనలు.నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు.భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయి.విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.విద్యా వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి . ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నది. నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శుభ పరిణామం అన్నారు.

# ఆర్యవైశ్యులకు రాజకీయ గౌరవం దక్కాలి

**ప్రాధాన్యత ఇవ్వనివారిని ఎన్నికల్లో తిరస్కరించాలి -- మిర్యాలగూడలో వైశ్య నేతల పిలుపు**




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 1: ఆర్యవైశ్యులు రాజకీయంగా తగిన ప్రాధాన్యత పొందకపోవడం పట్ల ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, గౌరవం ఇవ్వని వారిని ఎన్నికల సమయంలో తిరస్కరించాలని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పిలుపునిచ్చారు.స్థానిక వాసవి భవన్‌లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, వార్డు కౌన్సిలర్లకు సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలభారత ఆర్యవైశ్య మహిళా నాయకులు రాయపూడి భవాని, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెడ్ల జవహర్‌బాబు, పందిరి రవీందర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల నుంచి ఆర్యవైశ్యులకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆర్యవైశ్యులకు కేటాయిస్తామని రాజకీయ ప్రముఖులు ప్రకటించినప్పటికీ, జనరల్ మహిళ రిజర్వేషన్‌గా ఉన్న స్థానాన్ని బీసీ మహిళలకు కేటాయించడం అన్యాయమని విమర్శించారు.పదవులు శాశ్వతం కావని, కనీస గౌరవం ఇవ్వని వారిని గుర్తుంచుకోవాలని సూచించారు. ఏ పార్టీలో ఉన్నా సరే ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులు బరిలో ఉంటే వారికి మద్దతు తెలపాలని, “మన ఓటు మన వాళ్లకే” అనే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడానికి ముందు వాసవీమాతను స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఆర్యవైశ్యులు కేవలం వ్యాపార వర్గమనే చిన్నచూపును ఎదుర్కొంటున్నారని, దానిని ప్రతిఘటించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. సామాజిక, రాజకీయ అంశాల్లో ధోరణి మార్చుకుని చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన పందిరి గీత, గుడిపాటి క్రాంతి నవీన్, మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్యలను ఆర్యవైశ్య సంఘం, అసోసియేషన్, వివిధ వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, పట్టణ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, గుడగుంట్ల శరణ్య గణేష్, లకుమారపు సుష్మ శ్రీధర్, చిల్లంచర్ల శ్రీనివాస్, జయిని రాములు, లకుమారపు పాండురంగయ్య, వరుణ్, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ చైర్మన్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీల్లో సత్తా చాటేందుకు సిద్ధమైన అధికారులు





మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 1: చండీగఢ్‌లో ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్న ఇండియా సివిల్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరు అధికారులు ఎంపికయ్యారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం)లో శారీరక విద్య ఉపాధ్యాయుడిగా (పీఈటీ) పనిచేస్తున్న అష్రాఫ్ అహ్మద్ ఈ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అలాగే మహబూబ్‌నగర్ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఎండి యూసుఫ్ కూడా ఎంపికైనట్లు కోచ్-మేనేజర్ తెలిపారు. గతంలో ఆయన మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా సేవలందించారు.ఈ సందర్భంగా అష్రాఫ్ అహ్మద్ ఎంపికపై ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, మిత్రులు ఇద్దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం సరైనది కాదు...

**బాధితులకు తక్షణమే పునరావాసం కల్పించి, తగిన న్యాయం చేయాలి..**

**ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ ప్రాంతాన్ని సందర్శించిన ప్రొఫెసర్ కోదండరాం**



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ): ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల భూదాన్ ఇండ్ల నిర్వాసితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, నగరంలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో బాధితులను పరామర్శించారు. అనంతరం వెలుగుమట్ల ప్రాంతాన్ని సందర్శించి, అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం సరైనది కాదని అభిప్రాయపడుతూ, బాధితులకు తక్షణమే పునరావాసం కల్పించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూములపై సుమారు 600 ఇండ్లను అధికారులు కూల్చివేయడంతో అనేక కుటుంబాలు నివాసం లేకుండా పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ చర్యపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, ప్రభుత్వం భూమి వివాదాల పేరుతో చర్యలు చేపట్టినట్లు చెబుతున్నా, పేదలపై దాని ప్రభావం తీవ్రంగా పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తుగా నోటీసులు ఇచ్చి కొంత సమయం ఇవ్వాల్సి ఉండేదని అభిప్రాయపడ్డారు. అక్కడ నివసిస్తున్న వారంతా పేద ప్రజలే అని, ఖమ్మం నగరంలోనే పనిచేస్తూ జీవనాధారం పొందుతున్నారని తెలిపారు. కావున వారికి ఖమ్మం నగరంలోనే ప్రత్యామ్నాయ వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. ఇక్కడ పరిశీలించి, స్థానికులతో మాట్లాడిన అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ జిల్లా నాయకులు సర్దార్ రవి షేక్ నబీ కరుణాకర్ జేఏసీ నాయకులు రంగ రాజు భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## 15 ఏళ్ల కోతుల సమస్యకు పరిష్కారం

**200 కోతులను పట్టించిన సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ సుజాత**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** గత 15 ఏళ్ల నుంచి కోతులతో రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యకు ప్రస్తుత సర్పంచ్ కోతులను పట్టించి సమస్యకు పరిష్కారం చూపారు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పరిధిలోని సుర్దేపల్లి లో కోతుల వలన మొక్కజొన్న చెరుకు ఇతర పంటలను ధ్వంసం చేయడం ఇండ్లలో మామిడి చెట్ల పండ్ల చెట్లు పూల మొక్కలు కూరగాయతీగలు తిని పాడు చేసేవి ఇండల్లో చొరబడి అన్నం ఇంట్లోనే వస్తువులు పాడు చేసేవి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవి ఇబ్బందులను గమనించిన సర్పంచ్ గరిడేపల్లి సుజాత ఆదివారం కోతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతికి చెందిన కోతులు పట్టే ప్రత్యేక బృందం ను తీసుకువచ్చి వేటను సాగించారు ప్రత్యేకంగా చేయించిన బోను సహాయంతో 200 కోతులను పట్టుకున్నారు వాటిని ఇల్లందు అటవీ ప్రాంతంకు తరలించారు .గ్రామంలో కోతుల సమస్య లేకుండా పరిష్కారం చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు 15 ఏళ్లుగా పడుతున్న ఇబ్బందుని పరిష్కారం చేసిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి రామారావు తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ నిన్న నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ నాగల్ మీరా మాట్లాడుతూ ఐక్యమత్యంతో యూనియన్ బలవపీతం చేసి ఎలక్ట్రిషన్ అందరూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులు నాగుల్ మీరా రహీంతుల్లా మదార్ సాహెబ్ వీరస్వామి శంకర్ సింగ్ దామోదర్ రావు మస్తాన్ రావు చిట్టా సైదారెడ్డి వీసం శ్రీనివాసరావు వీరబాబు వున్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్

**ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండల పరిధిలో దోబీపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆదివారం ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సుశీల శంకర్ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ఉప సర్పంచ్ అంతారం శ్రీనివాస్ వార్డ్ సభ్యులు కొనింటి శశికాంత్, ఎం రామ్ రెడ్డి బి విట్టల్ రైమ్ పాషా ఇసుఫ్ సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ పెంటా రెడ్డి పలుగుట్ట నర్సింలు లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శివ యాదవ్ భరత్, వెంకటయ్య, కావలి గోపాల్ సాయి రాజశేఖర్ రెడ్డి, వర్డ్ మెంబెర్స్ రఘుపతి రెడ్డి, , షేక్ రహీమ్, రాంరెడ్డి, సాయి, శంకర్,లక్ష్మారెడ్డి, నర్సింలు, యూసఫ్, వెంకటరెడ్డి, గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిష్టానం ఆదేశిస్తే పటాన్‌చెరు అసెంబ్లీ బరిలోకి ఆదర్శ్ రెడ్డి

- రెండేళ్లుగా పార్టీని భుజాలపై మోసిన నాయకుడు ఆదర్శ్ రెడ్డి
- పటాన్‌చెరు రాజకీయాల్లో ఆదర్శ్ రెడ్డి కీలక కేంద్రబిందువు
- ఐదు మున్సిపాలిటీల విజేత... బీఆర్ఎస్ ను బలంగా నిలబెట్టిన ఆదర్శ్ రెడ్డి
- కష్టకాలంలో వెనక్కి తగ్గని ఆదర్శ్ రెడ్డి
- అసెంబ్లీ ఆశలు అదిష్టానం మాటే తుది: ఆదర్శ్ రెడ్డి
- పటాన్‌చెరు బీఆర్ఎస్ కు బలమైన అస్త్రంగా ఆదర్శ్ రెడ్డి
- పార్టీ బలోపేతమే తన  లక్ష్యం నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి






**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చ్ 01:** బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వి. ఆదర్శ్ రెడ్డి ఎదిగిన తీరు సాధారణ రాజకీయ ప్రయాణం కాదు. ప్రభుత్వ మార్పు తర్వాత పార్టీకి ఎదురైన క్లిష్ట పరిస్థితుల్లో వెనుకడుగు వేయకుండా, ముందుండి బాధ్యతలు తన భుజాల పై మోసిన నాయకుడు వి. ఆదర్శ్ రెడ్డి. అదే కారణంగా నేడు ఆయన పేరు పటాన్‌చెరు రాజకీయాల్లో కేంద్రంగా మారింది.

**పార్టీకి బలహీనత వచ్చినప్పుడు బలంగా నిలిచిన నాయకత్వం**

రెండేళ్ల క్రితం అధికార మార్పుతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర ఎదురుదెబ్బ తగిలిన సమయంలో, పలువురు అగ్రనాయకులు దూరమైనా, ఆదర్శ్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గలేదు. క్యాడర్ చెదిరిపోకుండా, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ... "పార్టీ కష్టకాలంలోనే నాయకత్వం పరీక్షించబడుతుంది" అన్న మాటను ఆచరణలో చూపించారు. ఈ దశలో ఆయన సంపాదించిన నమ్మకమే నేడు ఆయన రాజకీయ మూలధనంగా మారింది.

**మున్సిపల్ విజయాలు -- సంఖ్యలకే పరిమితం కాని రాజకీయ ప్రభావం**

ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలలో సాధించిన విజయాలు కేవలం ఎన్నికల గెలుపుగా మాత్రమే చూడలేం. అవి ఆదర్శ్ రెడ్డి సంస్థాగత సామర్థ్యానికి ప్రతీకగా నిలిచాయి. క్షేత్రస్థాయిలో ప్రతి వార్డును, ప్రతి నాయకుడిని కలుపుకుంటూ ముందుకు వెళ్లిన వ్యూహమే ఈ ఫలితాలకు కారణమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఈ విజయాలు ఆయనను "ఎన్నికలు గెలిపించగల నాయకుడు"గా పార్టీ వర్గాల్లో స్థిరపరిచాయి.

**అదిష్టానం మాటే తుది -- రాజకీయ పరిపక్వతకు సంకేతం**

"అదిష్టానం ఆదేశిస్తేనే అసెంబ్లీ బరిలో ఉంటా" అన్న ఆదర్శ్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన రాజకీయ పరిపక్వతను ప్రతిబింబిస్తున్నాయి. టికెట్ కోసం బహిరంగ ఒత్తిడులు, అంతర్గత లాబీయింగ్‌కి దూరంగా ఉండటం, ఆయనను ఇతర నాయకుల నుంచి వేరు చేస్తోంది. ఇది పార్టీ అధిష్టానానికి కూడా ఒక స్పష్టమైన సంకేతం వ్యక్తిగత ఆశలకంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమన్న సందేశం.

**పటాన్‌చెరు అసెంబ్లీ -- ఎవరి చేతుల్లో ఉంటే పార్టీకి లాభం?**

పటాన్‌చెరు నియోజకవర్గం రాజకీయంగా అత్యంత కీలకమైన స్థానం. ఇక్కడ గెలుపు సాధించాలంటే కేవలం పేరు కాదు, బలమైన కేడర్, గ్రౌండ్ లెవల్ పట్టు అవసరం. ఈ మూడు అంశాల్లోనూ ఆదర్శ్ రెడ్డి ప్రస్తుతం ముందంజలో ఉన్నారనే అభిప్రాయం పార్టీ లోపల బలంగా వినిపిస్తోంది. అందుకే ఆయన పేరు సహజంగానే అసెంబ్లీ టికెట్ చర్చల్లో ముందుకొస్తోంది.

**పార్టీని భుజాలపై మోసిన నాయకుడికి అవకాశమివ్వాలన్న భావన**

పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఆదర్శ్ రెడ్డి కీలక అస్త్రంగా కొనసాగడం ఖాయమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండేళ్లుగా పార్టీని భుజాలపై మోసిన నాయకుడికి ఈసారి అవకాశమివ్వాలన్న భావన క్యాడర్‌లో బలంగా ఉంది. అదే భావన రానున్న రోజుల్లో పార్టీ నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**రాజకీయ నేపథ్య కుటుంబం ఆయనకు అనుకూలం**

వి. భూపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఎన్నో పర్యాయాలు కొనసాగారు. అయితే ఈ కుటుంబం అనాదిగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు అందరికి సుపరిచితమే భూపాల్ రెడ్డి తనయుడిగా రాజకీయ వారసత్వం కొనిపుచుకున్న నేత ఆదర్శ్ రెడ్డి. అలాగే ఆదర్శ్ రెడ్డి సతీమణి సింధు ఆదర్శ్ రెడ్డి కార్పొరేటర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో వీరు అనునిత్యం ప్రజల్లో ఉండటం వీరికి కలిసి వచ్చే అంశం.

**మొత్తంగా...**

ఆదర్శ్ రెడ్డి రాజకీయ ప్రయాణం చూస్తే, ఇది కేవలం అసెంబ్లీ టికెట్ ప్రశ్న కాదు. ఇది పార్టీ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నాయకుడికి దక్కే గుర్తింపు అంశం. అందుకే పటాన్‌చెరు రాజకీయాల్లో ఆయన పేరు ఇప్పుడు చర్చకే కాదు, నిర్ణయాలకూ కేంద్రంగా మారుతోందని చెప్పవచ్చు.



## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 01, క్రైమ్ మిర్రర్:** మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక నలంద డిగ్రీ కాలేజీలో ఉద్యమకారుల ఫోరం సమన్వయకర్త కట్టెల లింగస్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాతరాజు సత్యం పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కాలంలో అన్నిటినీ వదులుకొని ఉద్యమమే జీవితంగా అన్నట్లుగా ఉద్యమకారులం నిలబడి తెలంగాణ కోసం కొట్లాడామని వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. అనంతరం తాడూరు పరమేష్ మాట్లాడుతూ... ఉద్యమ సమయంలో అనేకమంది కేసులపాలై జైలు జీవితం అనుభవించి, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పూర్తిగా నష్టపోయామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ఉప్పు కృష్ణ  అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లును నిర్మించి ఇవ్వాలి. ఉద్యమకారులకు పింఛన్లు మంజూరు చేయాలి. ఉద్యమకారులకు హెల్త్ కార్డులు, మరియు బస్ పాసులు ఇవ్వాలి. మిగిలిపోయిన అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి. అధికార పార్టీలో ఉన్న ఉద్యమకారులకు నామినేట్ పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు బాతరాజు సత్యం, ఉప్పు కృష్ణ, తాడూరు పరమేష్, కట్టెల లింగస్వామి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, బోయ లింగస్వామి, బోరం శేఖర్ రెడ్డి, ఎస్.కె మున్న, గరిశె మహేష్, ఎండి ఇబ్రహీం, కద్తాల చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ కు పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్




**కట్టంగూర్ క్రైమ్ మిర్రర్:** కట్టంగూర్ మండలం కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉట్కూరి శ్రీనివాస్  మాతృమూర్తి ఉట్కూరి తిరుపతమ్మ  మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్  కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి,నరేష్, విజయ్, సైదులు ,శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సివి రామన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపిక

**జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఇనుముల వెంకటేశ్వర్లు**






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల ను గుర్తించారు వారిలో ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ఆరెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న ఇనుముల వెంకటేశ్వర్లు ను ఎంపిక చేసి ఈరోజు ఖమ్మంలోని గీతాంజలి విద్యాలయంలో సివి రామన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సన్మానించడం జరిగింది ఇనుముల వెంకటేశ్వర్లు 2017 నుండి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శన పోటీల నిర్వహిస్తూ సైన్స్ రంగంలో ఎంతో కృషి చేస్తున్నారు. 2019లో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి ప్రాజెక్టు ప్రదర్శన పోటీలను ఖమ్మం పట్టణంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించి విద్యాశాఖ అధికారుల మన్ననలు పొందారు అంతేకాకుండా చీ+జ జిల్లా సమన్వయకర్తగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు సైన్స్ రంగంలో ఉపాధ్యాయుని సేవలు గుర్తించి సివి రామన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఎదీ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు



## ఉపాధి హామీ పని చేసే కూలీలకు నేటినుంచే ముఖ గుర్తింపు హాజరు విధానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ప్రతినిధి,మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నేటి(తేదీ:01-03-2026)నుండి ఉపాధి హామీ పథకం కింద చేసే పనులకు వచ్చే కూలీలకు ముఖ గుర్తింపు(ఫేషియల్ రికగ్నైజేషన్) హాజరు విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించినవారు. దానిని వినియోగించాలని క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారులు సూచించినట్లుగా ప్రచారంలో ఉంది కూలీలకు ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేయాలని నిర్దేశించినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే పలు శాఖల్లో ముఖ గుర్తింపు విధానం అమలవుతోంది. కానీ ఉపాధి హామీలో మాత్రం చేపట్టలేదు. దీంతో కూలీలు,క్షేత్ర సహాకులు సరైన సమయానికి పని ప్రదేశానికి హాజరై ముఖ గుర్తింపు హాజరు వలన కొన్నిచోట్ల బినామీలు పనిచేస్తున్నారనే దుష్ప్రచారం నుంచి విముక్తి పొందిన వారైతామనీ క్షేత్ర స్థాయి సిబ్బంది ఈ ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయడం వలన తమకు మంచే జరిగింది అని అంటుండం జరిగింది.

## శీనన్న త్యాగస్ఫూర్తి మార్గంలో ముందుకు సాగాలి

**మిర్యాలగూడలో ఎర్రజెండాల ర్యాలీ, ఘన నివాళులు**




మిర్యాలగూడ, మార్చి 1 (క్రైమ్ మిర్రర్): ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని, ఆ మార్గంలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి గాదే శ్రీనివాసరెడ్డి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం గాదే శ్రీనివాసరెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి, శ్రీనివాసరెడ్డి స్థూపం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళు లర్పించారు. రంగారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో సాగిన భూ పోరాటాల్లో భూస్వామ్య వర్గాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భూమి హక్కులు, కార్మిక..రైతుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని పేర్కొన్నారు. మిర్యాలగూడలో సీపీఎం నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరంతర పోరాటం కొనసాగించాలన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదల నివాసాలపై అభివృద్ధి పేరుతో జరుగుతున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలని సూచించారు. గాదే శ్రీనివాసరెడ్డి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని వర్గపోరాటాలు, సామాజిక న్యాయం సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ, గాదే ప్రభాకర్ రెడ్డి, వన్‌టౌన్, టూటౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం. రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by  Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188,  RNI No. APTEL/2012/45151.